రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి

------- అఖిలపక్ష నాయకుల డిమాండ్ -------

విశాలాంధ్ర- తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలోని హామీలన్నీ నెరవేర్చాలని రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని ప్రత్యేక హోదా జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ రాజా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం తిరుపతి ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయాలని కోరుతూ ఆయన దీక్ష చేపట్టారు ఈ దీక్షకు సంఘీభావంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మరియు సీపీఐ బృందం పాల్గొని మద్దతును ప్రకటించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలు రాష్ట్ర బందులు నిర్వహించామని వారు గుర్తు చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని మాట ఇచ్చి మోసం చేసిన నరేంద్ర మోడీని ఏమి చేయలేని స్థితిలో జగన్మోహన్ రెడ్డి పాలన జరుగుతుందని తీవ్రంగా విమర్శించారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా నేను తీసుకొస్తాను నాకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని గద్దెకెక్కిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేడు చేతకాని వాడిలా నాలుగేళ్లు గడిచిపోతున్నా కనీసం హోదాపై కూడా మాట్లాడకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కూడా మాట్లాడకుండా ఐదు కోట్ల మంది ఆంధ్రుల ఆకాంక్షలపై నీళ్లు జల్లుతున్నాడని విమర్శించారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తో పాటు రైల్వే జోన్ ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ తీసుకురాకపోవడం అత్యంత బాధాకరమన్నారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షాలను కలుపుకొని మోడీపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హోదా తీసుకురాకపోతే జగన్మోహన్ రెడ్డి ఇంటికి పోవడం ఖాయమని హెచ్చరించారు. ప్రత్యేక హోదా జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ రాజా శ్రీనివాస్ గారు రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన ప్రధాన జిల్లా కేంద్రాలలో నిరసన దీక్షలు చేపడుతూ ఆయన చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జే విశ్వనాథ్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి బి నదియా ఎన్ మంజుల ఎం రామకృష్ణ ఎం శివ డి రామచంద్రయ్య చిన్నం కాళయ్య తదితరులు పాల్గొన్నారు

షాదీమహల్ నిర్మాణానికి భూమిపూజ చేసిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండల పరిధి లోని 18 వేల ముస్లిం కుటుంబాల అవసర రీత్యా షాదీమహల్ నిర్మాణంకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చంద్రగిరిలో రూ.1.66 కోట్ల వ్యయంతో షాదీమహల్ నిర్మాణానికి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డికుటుంబంబాగుండాలని, 2024 ఎన్నికల్లో మోహిత్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలుపొందాలని దువ్వా చేశారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ 2014, 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి వైపు ఏకపక్షంగా నిలిచి ఆదరించారన్నారు. వారి కుటుంబా లకన్నా ఎక్కువగా అభిమానించి ఆదరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, చంద్రగిరి మండలంలోని మసీదుల మత పెద్దలు, ప్రభుత్వ ఖాజీ ఇబ్రహీం మౌలానా, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ కరిముల్లా వల్లీ, రెహ మానియా మసీదు ప్రెసిడెంట్ జర్ బాహర్, ఇతర ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన : మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పారదర్శక పాలన అంది స్తున్నారని చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పాకాల మండలంలోని మద్దినాయని పల్లి గ్రామపం చాయతీ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 446 వివిధ సర్టిఫికెట్లను ప్రజలకు అందించారు .ఈ కార్యక్రమంలో,ఎంపీపీ లోక నాథం , జడ్పిటిసి పద్మజా రెడ్డి , సర్పంచ్ గిరిధర్ రెడ్డి, ఎంపిటిసి రాజేంద్ర , ప్రజలు పాల్గొన్నారు.

వరికి పొటాష్ తప్పక వాడాలి

విశాలాంధ్ర-తొట్టంబేడు: వరి పంట చిరుపొట్ట దశలో ఉన్నప్పుడు పొటాష్ ఎరువు తప్పక వాడాలని వ్యవసాయశాఖ జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ భాస్కరయ్య తెలిపారు. తొట్టంబేడు మండలం కొత్త కండ్రి గలో గురువారం ఆయన రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పొటాష్ వాడకం వలన పైరులో చీడల సమస్య తగ్గుతుందన్నారు. ధాన్యంలో తాలు గింజలు లేకుండా, నాణ్యంగా ఉండి అధిక బరువు తూగుతుందని వివరించారు. చిరుపొట్ట దశలో ఎకరాకు 40 కిలోల యూరియాతో పాటు 20 కిలోల పొటాష్ ఎరువు వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో రైతులతో పాటు మండల వ్యవసాయ అధికారి సురేంద్ర రెడ్డి, ఉద్యాన సహాయకురాలు అహంతి పాల్గొన్నారు.

పుట్టా మునిశేఖర్ రెడ్డి మృతి తీరనిలోటు

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం చిట్టత్తూరుకు చెందిన టీడీపీ సీనియర్ నేత పుట్టా మునిశేఖర్ రెడ్డి గుండె నొప్పితో హఠాన్మరణం చెందడం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిఅన్నారు. చిట్టత్తూరులో గురువారం పుట్టా మునిశేఖర్ రెడ్డి భౌతిక కాయానికి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. పుట్టా మునిశేఖర్ రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. పుట్టా మునిశేఖర్ రెడ్డి కుమారుడు రాజేష్ ను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కాగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు చరవాణి ద్వారా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు, మాజీ ఏఎంసీ ఛైర్మెన్ రంగినేని చెంచయ్య నాయుడు, సీనియర్ నాయకులు వేణురెడ్డి, టీఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ రెడ్డి, నాయకులు బాబురెడ్డి, ప్రతాప్, సురేషరెడ్డి, ఎస్ సి సెల్ నాయకులు వెంకటయ్య, మణి, మునిచెంద్రారెడ్డి, రవిరెడ్డి, వినయ్, పచ్చా శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యకు రాజనేని చేయూత

విశాలాంధ్ర-చిల్లకూరు: రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మరియు నిర్వా హకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు తమ స్వంత నిధుల నుండి 20 వేల రూపాయలు, రాజనేని చేయూత ద్వారా తమ తండ్రి రాజనేని పిచ్చయ్య చేతుల మీదుగా గురువారం, పారిచెర్ల వారి పాళెం ఉన్నత పాఠశాల లోకోట మండలం విద్యానగర్ కు చెందిన పేద విధ్యార్ధిని వై. కవిత కు ఇంజనీరింగ్ విద్యను ఐభ్యసించేందుకు అందచేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. సుదాకర్, ఉపాధ్యాయులు చంద్ర వదన , శివరామిరెడ్డి, ప్రజేంద్ర రెడ్డి, వివి కుమార్, ట్రస్టు ప్రతినిధి బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకు పాలన తీసుకు రావడమే జగనన్న లక్ష్యం

జగనన్న సురక్షలో సర్టిఫికెట్ లను పంపిణీ చేసిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం: ప్రజల వద్దకు పరిపాలనను తీసుకు వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీలో అర్హత కలిగిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చేయడమే జగనన్న సురక్ష ఉద్దేశమని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. గురువారం రామచంద్రాపురం మండల నెత్తకుప్పం గ్రామ సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సంక్షేమ పథ కాలకు అర్హత కలిగిన వారందరికీ న్యాయం జరగాలని, అప్పుడే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యం నెరవేరు తుందన్నారు. మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని, సంక్షేమ పథకాల పంపిణీలో అర్హులకు ఎక్కడైనా అన్యాయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. చివరగా తమ అవసరాలకు దరఖాస్తు చేసుకున్న ఆదాయం, నీవేశన, కుల ధృవీకరణ సర్టిఫికెట్ లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎ వి బ్రహ్మానంద రెడ్డి వైస్ ఎంపిపి లావణ్య చంద్రబాబు, వైఎస్ఆర్ సిపి నాయకులు నాదెండ్ల గోపీ చౌదరి, యన్ యన్ ఆర్ కమ్మపల్లి పంచాయతీ అధ్యక్షుడు తయ్యూరు మురళి రెడ్డి,నెత్తకుప్పం పంచాయతీ అధ్యక్షుడు శశి, వెంకటేష్,వేపకుప్పం సర్పంచ్ హిమాళ్ రెడ్డి, మోహన్ ఆచ్చారి, ఎంపీడీవో మహమ్మద్ రఫీ, ఏ పీ ఓ రాధమ్మ,ఎపియం హంస వేణి ఆయా శాఖల అధికారులు గ్రా మ, సచివాలయం వాలంటీర్లు పాల్గొన్నారు.

23న జీ తెలుగులో 'రావణాసుర', చిత్రం

విశాలాంధ్ర- తిరుపతి : తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ఎప్పుడూ ముందుండే జీ తెలుగు ఈ వారం మరో కొత్త సినిమాతో వచ్చేస్తోంది. మాస్ మహారాజ రవితేజ నటించిన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ 'రావణాసుర' సినిమాని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా అందిస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరో రవితేజ క్రిమినల్ లాయర్ రవీంద్రగా మెప్పించిన 'రావణాసుర', జూలై 23 ఆదివారం సాయంత్రం 6 గంటలకు, జీ తెలుగులో ప్రసారం కానుందని ఆ ఛానెల్ ప్రతినిధి చెప్పారు. రవీంద్ర (రవితేజ) ఓ జూనియర్ లాయర్ గా, మాజీ ప్రియురాలు అయిన క్రిమినల్ లాయర్ కనక మహాలక్ష్మి (ఫరియా అబ్దుల్లా) దగ్గర అసిస్టెంట్‌గా పనిచేస్తోంటాడన్నారు. ఫార్మా కంపెనీ సీఈఓ హారిక (మేఘా ఆకాష్) తండ్రి (సంపత్‌రాజ్) ఓ మర్డర్ కేసులో చిక్కుకుంటాడని, ఆ తర్వాత హారికతో పాటు సిటీలోని మరికొందరుప్రముఖులు హత్యలకు గురవుతారన్నారు. ఈ హత్యలకు రవీంద్రతో ఎలాంటి సంబంధం ఉంది? ఈ సీరియల్ మర్డర్స్ లో సాకేత్ (సుశాంత్) పాత్ర ఏమిటి? ఈ మర్డర్ మిస్టరీని ఏసీపీ హనుమంతరావు (జయరాం) ఎలా ఛేదించాడు? అనేదే ఈ సినిమా కథ అని, చెప్పారు.

జగనన్న సురక్ష కార్యక్రమానికి అధికారులు డుమ్మా

విశాలాంధ్ర- ఓజిలి: మండలంలోని అత్తివరం సచివాలయం పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమనికి పలువురు అధికారులు, మండల స్థాయి సిబ్బంది డుమ్మాకొట్టారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి మండలంలో జరుగు జగనన్న సురక్ష కార్యక్రమానికి అధికారులందరూ హాజరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు డుమ్మా కొట్టినప్పటికీ అత్తివరంలో ఈ కార్యక్ర మం విజయవంతంగా జరిగింది. ఓజిలి తాహసిల్దార్ శివరామ సుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో వైసీపీ సీనియర్ నాయకులు జరుగుమల్లి బాబు రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరిం చడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశపెడుతున్న వివిధ రకాల అభివృద్ధి పథకాలు, నవరత్నాలు లాంటి పథకాలను అర్హులైన ప్రజలకు చేర్చడంలో వాలంటీర్లు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా కొత్తచెరువు సర్పంచ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు అన్ని విధాల ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. తాహసిల్దార్ శివరామ సుబ్బయ్య మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన ప్రజలకు పదకొండు రకాల సర్టిఫికెట్లు ఉచితముగా ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురికి సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అత్తివరం సర్పంచ్ రమణయ్య , ఈవో పీఆర్డి సిరాజ్, కొందరు అధికారులు,సచివాలయంసిబ్బంది, పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్యాంక్అఫ్ బరోడా 116వ వార్షికోత్సవం

-వృద్ధులకు స్వీట్లు, దిండ్లు పంపిణీ

విశాలాంధ్ర - కార్వేటినగరం: పుత్తూరు పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు 116వ వార్షికోత్సవాన్ని గురువారం కార్వేటినగరం వృద్ధాశ్రమంలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా బ్యాంకు మేనేజర్ ఎల్లప్ప మాట్లాడుతూ బ్యాంక్ఆఫ్ బరోడా బ్యాంకును ప్రారంభించి 116 సంవత్సరాలు గడిచిందని, నిత్యం ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో సిబ్బంది ఆహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. సిబ్బంది అందించే సేవలతో 116 సంవత్సరాలను దిగ్విజంగా పూర్తి చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు తల దిండ్లు. ప్లేట్లు, గ్లాసులతో పాటు, స్వీట్లు పంపిణీ చేసి వృద్ధుల సమీక్షంలో వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాము, సిబ్బంది, రాస్ కోఆర్డినేటర్ ప్రకాష్ పలువురు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయే విధంగా తిరుపతి అభివృద్ధి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- తిరుపతి : చరిత్రలో నిలిచిపోయే విధంగా తిరుపతి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలియజేశారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్, 25వ డివిజన్లో సుమారు 32 లక్షల 60 వేల రూపాయల వ్యయంతో గురువారం కొత్త సిమెంట్ రోడ్లు, కొత్త కాలువలు, త్రాగునీరు బోరును తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, ఉప మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్ర నారాయణ ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా తిరుపతి అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తున్నామని, అందులో భాగంగా గురువారం రోజు 17వ డివిజన్ పాత తిరుచానూరు రోడ్డు నందు గ్రీన్ ప్లాజా అపార్ట్మెంట్ సమీపంలో 22 లక్షల 75 వేల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించడం జరిగిందని, అలాగే 25వ డివిజన్ కర్నాల వీధి, పల్లి వీధుల్లో 9 లక్షల 93 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, కాలవలు, బోర్ పాయింట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.జగనన్న ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలలో తిరుపతి ప్రత్యేక అభివృద్ధి చెందిందని తెలిపారు.మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ అభివృద్ధి పథంలో తిరుపతిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, నగర ప్రజల సహకారంతో ఇంత అభివృద్ధి చెందడం గర్వకారణమని తెలిపారు. తిరుపతిలో సౌకర్యాలు కల్పించే విషయంలో అన్ని విధాల ముందుకు తీసుకు వెళ్తున్నామని తెలియజేశారు.కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ తిరుపతి నగరపాలక అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. అందులో బాగంగా నగరంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఉప మేయర్ భూమన అభినయ్ మాట్లాడుతూ 50 డివిజన్లో రోడ్లు, కాలవలు పనులు చేపట్టడం జరుగుతున్నదని, కుంచించుకుపోయిన రోడ్ల విస్తరణ పనులు, నగరంలో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారంగా నూతన రోడ్లు నిర్మాణం పనులు పూర్తి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప మేయర్ ముద్ర నారాయణ, 12వ డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు యస్.కె.బాబు, కార్పొరేటర్లు తాళ్ళూరి రత్నకుమారి, కోటూరు ఆంజనేయులు, నరసింహ చారి, నగరపాలక యస్.ఈ. మోహన్, యం.ఈ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈలు మహేష్, దేవిక, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయం లేకుండానే

చెంబేడు కాలువ తవ్వేశారు

------ లబోదిబోమంటున్న వరి రైతులు ------

విశాలాంధ్ర-తొట్టంబేడు: పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి విస్తరణ పనుల పేరుతో ప్రత్యామ్నాయం లేకుండానే చెంబేడు కాలువ తవ్వేయడంతో తమ పంటలు నష్ట పోవాల్సి వస్తోందని వరి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెగా కంపెనీ నిర్వాకంతో తాము ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధిత రైతుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి విస్తరణ పనులు చేస్తున్న మెగా కంపెనీ వారు తొట్టంబేడు మండలం పొయ్య సమీపంలో గల అండర్ బ్రిడ్జి వద్ద చెంబేడు కాలువ డివైడెడ్ డ్యామ్ ను ఉప కాలువ ఏర్పాటు చేయకుండానే తవ్వేశారు. ఈ కాలువ లింగమనాయుడు పల్లె, నెలబల్లి వైపు వెళుతుంది. ఉప కాలువ ఏర్పాటు చేయకుండా చెంబేడు కాలువ డివైడెడ్ డ్యామ్ తవ్వేయడం వలన కొమ్మనగుంట, పొయ్య, గురుకులపాళెం, కొణతనేరి గ్రామాలకు చెందిన రైతుల వరి పొలాలు నీరు లేక ఎండి పోతున్నాయి. కోత దశలో వరి పంటకు నీరు అందక పోవడంతో తాము పూర్తిగా నష్ట పోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెగా కంపెనీ వారు ఇకనైనా స్పందించి పొయ్య అండర్ బ్రిడ్జి వద్ద నుంచి ప్రత్యామ్నాయంగా ఉప కాలువ ఏర్పాటు చేసి చెంబేడు కాలువ నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. అధికారులు కూడా స్పందించి ఈ దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

22న గవర్నర్ రాక

విశాలాంధ్ర- తిరుపతి : ఈ నెల 22 న గౌ.రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ తిరుపతి శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయ 12 వ స్నాతకోత్సవం కులపతి హోదాలో పాల్గొననున్నారని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 న ఉదయం 9.40 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయ అతిథి గృహం చేరుకుంటారు. ఉ. 10.55 గంటలకు శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయ 12 వ స్నాతకోత్సవంలో పాల్గొని మ.2.00 గం. లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగుప్రయాణం కానున్నారని కలెక్టర్ ఆప్రకటనలో తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం :ఎమ్మెల్యే

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు తెలిపారు. గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నగరంలోని 45వ వార్డు మంగ సముద్రం ముత్యాలమ్మ గుడిలో పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడపగడప కార్యక్రమాన్ని చేపట్టమని తెలిపారు. స్థాని కంగా ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఉన్నారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయ కులు, వార్డు సచివాలయం సిబ్బంది, వార్డు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలుచేస్తున్న ప్రభుత్వాన్ని మరువకండి: ఎమ్మెల్యే



విశాలాంధ్ర - బంగారుపాళ్యం: రాష్ట్రంలోని ప్రతివర్గానికీ పథకాలు పంపిణీచేసి మేలుచే స్తున్నది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మాత్రమే అని పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు. గురువారం పాలేరు సచివాలయం పరిధిలోని దిగువ బందార్ల పల్లి, పాలేరు, బండపల్లిలలో గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ ప్రభుత్వము చేపట్టనన్ని సంక్షేమ కార్యక్రమాలను అమ లు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ కు దక్కిందన్నారు. దుష్ప్రచారాలు విని అమాయకులు మోస పోరాదన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని కలకాలం ఆదరించాలని కోరారు . గ్రామాలలోని ఇంటింటికీ వెళ్లి నవరత్న పథకాల లబ్ది పొందుతున్న ప్రజలతో మాట్లా దారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా, మండల కన్వీనర్ రామ చంద్రారెడ్డి ,ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్ వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి ,ఎంపీడీవో మధు సూదన్ రెడ్డి ,తహసిల్దార్ బెన్ను రాజ్ , సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు అన్ను, నాయ కులుశరత్ రెడ్డి, దొరస్వామి, కిషోర్ కుమార్ రెడ్డి, మహేంద్ర , త్యాగరాజ రెడ్డి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఊటు పల్లె సచివాలయంలో జగనన్న సురక్ష



విశాలాంధ్ర- సదుం : జగనన్న సురక్ష క్యాంపు 20.07.2023 తేది, బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదుం జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, జగనన్న సురక్ష సదుం మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, ఎంపిడిఓ వరప్రసాద్, ఎమ్మార్వో చంద్రశేఖర్, ఆర్ఐ ప్రసాద్, అగ్రికల్చర్ ఆఫీసర్ హరిప్రసాద్, సర్పంచ్లు శ్రీనివాస రెడ్డి, రెడ్డెమ్మ నారాయణ రెడ్డి, ఎంపిటిసి స్వరూప గుణాకర రెడ్డి, జేసీఎస్ సదుం మండల కన్వీనర్ ప్రకాష్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు సురేంద్ర రెడ్డి, మురళీ నాయుడు, ప్రభాకర్ రెడ్డి, వై. రవి కుమార్ రెడ్డి,ఊటు పల్లె , చింతలవారిపల్లె పంచాయతీల వైసీపీ సీనియర్ లీడర్స్, వాలంటీర్స్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.అధికారుల సమాచారం మేరకు జగనన్న సురక్ష డోర్ టూ డోర్ సర్వేలో వివిధ సర్వీస్ల కోసం 154మంది రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. అందులో - 55ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్స్, 54 సర్టిఫికెట్స్, ఫ్యామిలీ మెంబెర్ సర్టిఫికెట్ కి ఇద్దరు,రైస్ కార్డు మెంబెర్ యాడింగ్ కి ఒక్కరు , 15 ఆధార్ కి మొబైల్ లింకేజి, 6 1 కోసం, 1 కంప్యూటర్ అడంగల్, 20 సర్టిఫికెట్ రీ - ఇష్యూ కోసం అభ్యర్థనలు వచ్చాయి. మొత్తం 136 సర్టిఫికెట్లు ఇష్యూ చేయడం జరిగింది.

కళ్యాణ మండపానికి రూ.3 కోట్ల మంజూరు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని ఏ కొత్తకోట సమీపంలో గల అగస్త్యేశ్వర కొండపైన కళ్యాణ మండపానికి మూడు కోట్లు మంజూరైనట్లు ఆలయ చైర్మన్ రామనారాయణరెడ్డి తెలిపారు అతివేకంగా నాణ్యమైన పద్ధతిలో జడ్పిటిసి దామోదర్ రాజు దగ్గరుండి పనులు ముమ్మరం చేస్తున్నారు. ఆలయానికి ఆదాయం వచ్చేలా రూములు డైనింగ్ హాల్ కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో కొండపై అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు కొండపైకి పోవాలంటే దారి లేక భయపడే వాళ్ళు కానీ ఇప్పుడు తారు రోడ్డు వేయడంతో భక్తులు కూడా అధిక సంఖ్యలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తుల సంఖ్య కూడా అధికమవుతుందని గ్రామస్తులు అన్నారు ఈ కార్యక్రమంలో నెక్కుంది సర్పంచ్ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కైలాసకోన హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలం అరణ్యకండ్రిగ గ్రామపంచాయతీకి చెందిన శ్రీ కైలాసకోన గురువారం ఉదయం 10:45 గంట ప్రాంతంలో ఎండోమెంట్ శ్రీ కైలాస కోన టెంపుల్ ఇన్స్పెక్టర్ సుమన్య ప్రియ ఈవో కష్టం నాయక్ చైర్మన్ సుబ్రహ్మణ్యం యాదవ్ పాలక మండలి సభ్యులు హుండీ లెక్కింపు చేశారు మహాశివరాత్రి 19 తారీకు నుండి ఇప్పటివరకు జూలై 19 తారీకున నాలుగు నెలలు తర్వాత హుండీ లెక్క చేయడంతో చుట్టుపక్కల వచ్చిన భక్తులు వారి ద్వారా మొక్కుబడులు చెల్లించి ఆదాయం 73 వేల రూపాయలు 735 రూపాయలు బంగారం ఐదు గ్రాములు 500 మిల్లి వెండి 187 గ్రాములు ఆదాయం వచ్చినట్టు ఎండోమెంట్ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో కైలాసకోన టెంపుల్ ఇన్స్పెక్టర్ ఈవో చైర్మన్ పాలకమండలి సభ్యులు సిబ్బందిలో తదితరులు పాల్గొన్నారు.

కలవకొండ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-చిల్లకూరు: కలవకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో గురువారం స్వామి వారికి భక్తులు సమర్పించిన నగదు కానుకలను లెక్కింపు జరపగా 1 లక్ష 39 వేల 115 రూపా యలు లభించింది అని ఆలయ ఛేర్మన్ కందల ఆనందరావు, కార్యనిర్వహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులకు , ప్రతి శనివారం నిర్వహించే అన్నదానం కార్యక్రమం కొరకు దాతలు విరివిగా విరాళాలు సమర్పించాలని కోరారు. ఆలయం అభివృద్ధికి మాజీ ఎయంసి యరటపల్లి జానకిరామిరెడ్డి చేసిన, చేస్తున్న క్రుషి వెలకట్టలేనిదని తెలిపారు.

ప్రసాద్ రాయల్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నూతనంగా ఎన్నికైన కాపు సంక్షేమ సేన కమిటీ సంఘం జీడి నెల్లూరు నియోజకవర్గం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపిక య్యారు. కే.ప్రసాద్ రాయల్ మాజీ విఆర్ఓ ఆహ్వానించి కే.ప్రసాద్‌రాయల్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు సంక్షేమ సేన ఆర్గనై జింగ్ సెక్రటరీ పి.గోపి రాయల్ పుత్తూరు బలిజ సంఘం సీనియర్ నాయ కులు రాజేంద్ర రాయల్ ఎల్జి రవికుమార్ ఎం.రవిరాయల్ రఘు రాయల్. పాల్గొనడం జరిగి నది. జీడి నెల్లూరు నియో జకవర్గ కాపు సంక్షేమసేన కమిటీ సంఘం అధ్యక్షులుగా నూత నంగా పదవీ బాధ్యతలను చేప ట్టడం జరిగింది. కే.ప్రసాద్‌రాయల్ కార్వేటి నగరం నివాసి గతంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ విఆర్వోగా సేవలుచేశారు. ఈకార్యక్రమంలో తదితరు నాయకులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర- తొట్టంబేడు: తొట్టంబేడు మండల పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలకు గురువారం రెండవ సెమిస్టరుకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. మండలంలోని పాఠశాలలకు మొత్తం 10,287 పాఠ్య పుస్తకాలు విద్యార్థుల కోసం పంపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు భారతి, భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్యమిత్ర ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి జిల్లాలో ఖాళీగా వున్న 15 ఆరోగ్యమిత్ర ఉద్యోగాలకు అవుట్ సోర్సింగ్ విధానంలో (రోస్టర్ విధానం) ఈ నెల 24 లోపు దరఖాస్తులను స్వీక రించనున్నట్లు ఉమ్మడి జిల్లాల సమన్వయ అధికారి డా.రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బి.ఎస్సీ నర్సింగ్ , బి ఫార్మసి , బి ఎస్సీ లాబ్ టెక్నీషియన్, ఫార్మా- డి విద్యార్హత గల వారు జిల్లాలోని డా.వై ఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులందు ఆరోగ్యమిత్ర ఉద్యోగాలు అవుట్ సోర్సింగ్ విదానంలో పనిచేయుటకు దరఖాస్తులు "అతీబజూఫ్అ.ఖజూ.స్ర్శీజ.ఱఅ వెబ్ సైట్ నందు డౌన్ లోడ్ చేసుకుని పూర్తీ చేసిన దరఖాస్తులు జిల్లా సమన్వయ అధికారి , డా.వై ఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ కార్యాలయం , పాత మెటర్నటీ కార్యాలయం , తిరుపతి వారికి అందించాలని వివరాలకు 9281068155 సంప్రదించవచ్చుని ఆ ప్రకటనలో తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర -చిత్తూరు: నగరంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గురువారం ఉదయం వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ఆసుపత్రికి తరలించారు. మృతుడు యాచకుడు గా పోలీసులు గుర్తించారు. ఆత్మహత్య గల కారణాలను దర్యాప్తు చేయాల్సిందని పోలీసులు తెలిపారు

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

దోమల నివారణకు చర్యలు చేపట్టండి: కౌన్సిల్ సభ్యులు

విశాలాంధ్ర - పుంగనూరు : పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరం నందు గురు వారం రోజున చైర్మన్ హలీం భాష అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది పట్టణ అభివృద్ధికి సంబం ధించిన అజెండాలో ఉన్న అన్ని అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించడం జరిగింది కౌన్సిల్ సభ్యులు కాలుదాసు మాట్లాడుతూ వార్డు పరిధిలో పారిశుద్ధ పనులు చేవట్టడానికి పూర్తిగా మహిళలే ఉండడం వలన తీవ్రఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలియజేశారు మగవాళ్ళను ఏర్పాటు చేసి మురు గునీటి కాలువలు నిత్యము పారిశుధ్య పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవి ధంగా వార్డు పరిధిలో విద్యుత్ దీపాలు పలుచోట్ల వెలగలేదని వాటిని సరిచేయాలని అధికారులుకు సూచిస్తుంటే అధికారులు నిధులు కొరత వలన వాటిని చేపట్టలేకపోతున్నామని తెలియజేశారన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి విద్యుత్ దీపాలు వెలిగే విధంగా చర్యలు చేప ట్టాలన్నారు సభ్యులు వులా త్యాగరాజు మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఫిర్యాదులు వస్తే తప్ప దోమల నివారణకు చర్యలు చేపట్ట డం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతిరోజు వార్డులలో దోమల నివారణ కొరకు చర్యలు చేపట్టాలని సమావేశం నందు అధికారులును కోరడం జరిగింది అజెండా అంశాలు ఆమోదించిన కౌన్సిల్ సభ్యులకు చైర్మన్ హలీంభాష ధన్యవాదాలు తెలిపారు కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సభ్యులు సమావేశంలో లేవనెత్తిన అన్ని అంశాలను నమోదు చేసుకోవడం జరిగిందని అంశాలను పరిష్కరించే విధంగా చర్యలుతీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో వైస్ చైర్మన్ లో అధికారులు కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కుప్పం పర్యటనకు విచ్చేస్తున్న మంత్రిపెద్దిరెడ్డికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - తిరుపతి: నాలుగో రోజు కుప్పం పర్య టనకు వెళ్తున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి., వైయస్సార్ పార్టీ యువ నాయకులు శైలేష్ చక్రవర్తి .రెడ్డి వీనష్. సర్పంచులు కొమ్ము .వెంకటేష్ వైస్ సర్పంచ్ తబ్రోజ్. బేలుపల్లి సర్పంచ్ .వి.సి.వెంకటేష్. ఎంపీటీసీ భాస్కర్ మొదలి. గురువారం కలసి కుప్పం జాతీయ రహదారిలోనీ బైరెడ్డిపల్లి గ్రామంలోని ఆంజనే యస్వామి గుడి సమీపాన ఆయనకు ఘన స్వాగతం తెలిపారు.

కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎన్ఎఎసి బి+గ్రేడ్

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 12, 13 తేదీన న్యాక్ బృందం కళాశాలను సందర్శించి వివిధ విభాగాలను పరిశీలించి అధ్యాపకుల బోధనలను, విధి విధానాలను, కళాశాలలో కల్పించబడిన మౌలిక వసతులను, క్రీడా విభాగం, లైబ్రరీ విభాగం, కళాశాలలోని ప్రయోగశాలను, సమన్వయపర్చిన ఐక్యూ ఏసీ విభాగమును డిజిటల్ తరగతులను పరిశీలించి పూర్తి సంతృప్తి వ్యక్తం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులు రెడ్డి తెలిపారు. అలాగే కమ్యూనిటీ కౌన్సిలింగ్ సెంటర్ కళాశాల విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలును హర్షం వ్యక్తం చేశారు. నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ కమిటీ బృందం మన కళాశాలకు 3.0. తో మదింపు చేసి గ్రేట్‌ను ప్రసాదించడం జరిగిందని, ఈ గుర్తింపు 5 సం"రాలు వ్యాల్డిటీ కలిగే ఉం టుంది అన్నారు. ప్రిన్సిపల్ విజియుల్ రెడ్డి డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి, ఒరిజినల్ జాయింట్ డైరెక్టర్ కడవ డాక్టర్ బాబుకి టిటిడి డిఇఓ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ లలితాబాలాజీ,సర్పంచ్ ధనంజయ వర్మ లకు కృతజ్ఞతలు తెలిపారు.

విఆర్ఎల సమస్యల పరిష్కరించాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం : విఆర్ ఎలకు పే స్కెల్ అమలు చేయాలని విఆర్ఎలు సమస్యల పరిష్కా రం కోసం గురువారం మండల తహసీ ల్దార్ కార్యల యం ఎదుట దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినలుగా పనిచేస్తున్న వారం దరిని విఆర్ ఎలుగా నియమించలని, అర్హులకు విఆర్వో అటెండర్, వాచ్మెన్ ప్రమోషన్ ఇవ్వాలని, డిఎతో కూడిన వేతనం అమలు చేయాలని ప్రధాన డిమాండ్స్ పరిష్కారం కోసం దశల వారి ఆందో ళన జయప్ర దంచేయాలని విజ్ఞప్తిచేశారు. రాష్ట్ర సిఎం జగన్ మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన విఆర్ఎ లకు ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదని ఆరోపించారు. జులై 20,21 తేదీలలో మండలకేంద్రలలో దీక్షలు, ఆగష్టు 7,8 తేదీలలో కలెక్టరేట్ వద్ద దీక్షలు ,ఆగ ష్టు 23,24తేదీలలో విజయవాడలో రాష్ట్ర స్థాయి దీక్షలు,ఆగష్టు 25న జగనన్నకు నేరుగా తెలియజే స్తామని తెలిపారు. ఈ దీక్షలో మురగయ్య, బాలయ్య,సుబ్ర హ్మణ్యం ,ఝన్సీ, వీఆర్ఎలు పాల్గొన్నారు.

ఐ.ఎం.ఐ ఇన్వెంటివ్ మిషన్ ఇంద్రధనస్సు ప్రోగ్రాం అవగాహనా సదస్సు

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఐ.ఎం.ఐ ఇన్వెంటివ్ మిషన్ ఇంద్రధనస్సు ప్రోగ్రాం ఈనెల 19 నుండి 24 వరకు గృహ సంద ర్శనలు చేసి వ్యాధి నిరోధక టీకాలు తీసు కోని పిల్లలు, గర్భవతులు ఉంటే వారిని గుర్తించలని మండల వైద్యాధికారి డాక్టర్ గోపినాధ్ అన్నారు. గురువారం వైద్య సిబ్బం దికి ఆశా వర్క ర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల గురించి వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేపట్టాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు, సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రసాద్‌ను సన్మానించిన గోపిరాయల్

విశాలాంధ్ర - కార్వేటినగరం : జీడి నెల్లూరు కాపు సంక్షేమ కమిటి సంఘం అధ్యక్షులు కె. ప్రసాద్ రాయల్‌ను గురువారం పుత్తూరులో రాష్ట్ర కాపు సంక్షేమ సేన ఆర్గనైజింగ్ కార్య దర్శి పి.గోపిరాయల్ ఎల్లి రవికుమార్‌లు ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఎం.రవికుమార్, రఘురాయల్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో పేద ప్రజలకు ఎంతగానో తోడ్పాటు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం ప్రవేశ పెట్టడం పేద ప్రజలకు ఎంతగానో తోడ్పాటు లభిస్తుందని సర్పంచ్ శ్రీ బాబు, ఎంపీటీసీ వాణిశ్రీ కేశవులు తెలిపారు. గంగాధర నెల్లూరు మండలం తూగుండ్రం గ్రామ సచివా లయం వద్ద గురువారం సర్పంచ్ , ఎంపీటీసీల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నిర్దేశిం చిన 11 రకాల సర్టిఫికెట్లును , ఆయా వాలంటీర్లు ఏఏ కుటుంబంలోని వారికి ఏ సర్టిఫికెట్లు అవసర మో ముందుగా వెళ్ళి వివరాలు సేకరించుకుని, ఆ ప్రజలందరికీ ఎటువంటి ఖర్చు లేకుండా సర్టిఫికె ట్లును ఉచితంగా అందజేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు చిట్టిబాబు మొదలి, ప్రభాకర్ రెడ్డి, జాన్ సుం దరం, ఇష్టుకర్ అలి, శేఖర్ మొదలి, పంచాయతీ కార్యదర్శులు కుమార్, మురళి, పలువురు సచివాలయం అధికారులు, వాలంటీర్లు , గ్రామస్తులు పాల్గొన్నారు.

గాయపడిన ముస్లిం సోదరులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పుంగనూరు: నియోజవర్గ పరిధిలోని సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి కి చెందిన ముస్లిం సోదరుడు టీం సభ్యులు బక్రాత్ గత కొద్దిరోజులు ముందట రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒక ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నడంతో రాష్ట్ర యువ నాయకులు బడుగు బలహీన వర్గాల నేత వ్యాపారవేత్త రామచంద్ర యాదవ్ 20000 రూపాయలు ఆర్థిక సహాయం బక్రత్ తండ్రి కి అందించడం జరిగింది ఈ సందర్భంగా రోడ్డు ప్రమాద బాధితుడు తండ్రి మాట్లాడుతూ తమ బిడ్డ రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతుండడం తెలుసుకొని రామచంద్ర యాదవ్ మా కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆయనకు జీవితకాలం రుణపడి ఉంటామని తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ సి వై టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: ఎన్నికల సజావు నిర్వహణలో ఓటరు జాబితా ప్రధాన భూమిక పోషిస్తుందని, జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో ఏవైనా సందేహాలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే నివృత్తి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మో హన్ తెలిపారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం లో ఓటర్ల జాబితా సవరణ పై డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలసి జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు నమోదు, మార్పులకు సంబంధించి దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా మాత్రమే స్వీకరించడం జరుగుతున్నదని, ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఓటరు జాబితాలో పేర్లు చేర్పు, తొలగింపు జాబి తాను ప్రతి శనివారం సచివాలయ పరిధిలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు ఇం దులో ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే తరువాతి మంగళవారం నియోజకవర్గ స్థాయిలో లేదా బుధవారం జిల్లా స్థాయిలో జరిగే రాజకీయ పార్టీ సమావేశంలో తెలుపవచ్చునని అన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా జిల్లాలోని 7 నియోజకవర్గాల పరిధిలోని 1,737 పోలింగ్ స్టేషన్‌లకు బిఎల్ఓ లను నియమించి వారి జాబితాను వెబ్ సైటు నందు ఉంచడం జరిగిందని, దీనికి అనుగుణంగా రాజకీయ పార్టీలు తమ బిఎల్‌ఏ లను నియమించి జాబితాను తమకు అందజేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు నమోదు లేదా తొలగింపు సందర్భంగా నిర్దేశించిన ఫారంలపై బిఎల్‌ఓలు ధృవీకరణ సంతకం చేస్తా రని, రాజకీయ పార్టీలకు చెందిన బిఎల్‌ఏ లు లేదా దరఖాస్తుదారుని ఇంటి పక్కన ఉన్నవారు లేదా మరణించిన వారి బంధువులు ఇలా ఎవరైనా ముగ్గురు సాక్షులుగా సంతకం చేస్తే మరింత పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించవచ్చునని ఆయన కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటర్ల జాబితా సవ రణ నిర్వహించడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. మండల స్థాయిలో తహ శీల్దార్లు, ఎంపిడిఓలు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను ఆదేశించారు. ఎపిక్ కార్డులకు ఆధార్ లింక్ ప్రక్రియ జిల్లాలో 91.87 శాతం పూర్తి అయ్యిందని, వంద శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 20 జులై 2023 నాటికి 7,66,708 మంది పురుషులు, 7,79,874 మంది స్త్రీలు, 109 మంది హిజ్రాలు మొత్తం 15,46,691 మంది ఓటర్లుగా నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, పేరు మార్పు చేర్పులకు సంబంధించి 4,348 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, దీనికి సంబంధించి చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలోవై. యస్. ఆర్ పార్టీ ప్రతినిధి ఉదయ్ కుమార్, బిజెపిపార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ చిట్టిబాబు, టిడిపి పార్టీ జిల్లా సెక్రెటరీ సురేంద్ర కుమార్,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ సెక్రెటరీ పరదేశి,జిల్లా బి.ఎస్.పి పార్టీ ఇంచార్జ్ కుమార స్వామి,సిపిఎంపార్టీజిల్లా సెక్రెటరీ గంగరాజు, ఎలెక్షన్ సెక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలి

కలెక్టర్ ఎదుట సిపిఐ నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యా లయం ముందు సిపిఐ నగర్ కార్యదర్శి గోపీనాథ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో నిరుపేదలు ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలు ఇల్లు నిర్మించుకోవాలన్నా ఇసుక అందుబాటులో లేకపోవడం రేట్లు పెంచడం భవన నిర్మాణ కార్మి కులకు ఇసుక అందుబాటులో లేనందు వలన భవన నిర్మాణ రంగా కార్మికులకు ఉపాధి లేక వారి కుటుం బాలు ఇబ్బందులు పడుతుంటే అది అధికార పార్టీకి సంబంధించిన వారి అండదండలతో వేలాది టన్నుల ఇసుక అక్రమంగా రవాణా చేస్తూ పక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక కు తరలిస్తున్న సంబంధిత అధికా రులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా చిత్తూరు జిల్లాలో ఇసుక అక్రమ రవా ణాను నియంత్రించి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని ఇసుక అక్రమ రవా ణాను వెంటనే ఆపాలని నాయకులు డిమాండ్ చేశారు, లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇసుక రిచ్ వద్ద కార్యక్రమం చేపట్టవలసినదని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి. సి .గోపీనాథ్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు కే. మణి, ఏ.సత్య మూర్తి,దాసరి చంద్ర, యస్ .గురప్ప,పి.రఘు , కే.విజయ గౌరీ, బి.కుమారి , కే.రమాదేవి, కే.కవిత, లత ,శోభ ,రాజేశ్వరి, శైలజ,రోజా తదితరులు పాల్గొన్నారు.

అందరికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని కీలుపల్లి సచివా లయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. గురువారం కీలపల్లి, బాలేపల్లి, పొన్నమాకులపల్లి, జె.ఆర్.కొత్తపల్లి గ్రామాలలోని గృహాలను సందర్శించడం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నమా కులపల్లిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటించి..డిజిటల్ క్లాస్ రూమ్ ను పరిశీలించడం జరిగింది..నాడు బడి అంటే పిల్లలు బోరున ఏడ్చేవారు..! నేడు బడి అంటే బ్యాగు తగిలించుకుని సంతోషంగా పరుగులు తీస్తున్నారు. కారణం.. చూడచక్కని యూనిఫాం, పాదాలకు సరిపడా షూస్, బ్యాగు నిండా బుక్స్, స్కూల్‌కు వెళ్లగానే రంగు రంగుల కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుభూతి. వెంటనే నోరూరించే రాగిజా వసరదాగా పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు, మధ్యాహ్నం విందుభోజనంతో కూడిన పౌష్టికాహారం అందుకే పిల్ల లు ప్రభుత్వపాఠశాలలకువెళ్లడానికి ఇష్టపడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రుణం పొందిన వారు అభివృద్ధి కోసం ఉపయోగించాలి : ఏపిఎం శివ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలంలోని పెద్ద ఉప్పరపల్లిలో ఏర్పాటు చేసిన మహిళా సంఘాలతో ఏ.పి. ఎం. శివ మాట్లాడుతూ రుణాల రూపంలో పొందుతున్న ప్రతి రూపాయిని కూడా సుస్థిర జీవనోపాది కి పెట్టు బడి పెట్టి ఆర్థికంగా మంచి అభివృద్ధి సాధించాలని తెలిపారు. గురువారం పెద్ద ఉప్పరపల్లి గ్రామీణ బ్యాంకు పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు రుణాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 11 స్వయం సహాయక సంఘాలకు 1,17,50,000/- రూ.లకు రుణాల కొరకు డాక్యుమెంటేషన్ కార్యక్రమం పూర్తిచేశారు. అలాగే సంఘం లోని ప్రతి సభ్యురాలు రుణ అవసరం దేనికైతే ఎంపిక చేసుకున్నారో ఆ యూనిట్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని వీటిపై భవిష్య త్తులో పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఒకవేళ యూనిట్ లేకపోతే చర్యలు తీసుకొనబడుతుందని తెలిపారు. కావున ప్రతి సభ్యురాలు కూడా తప్పనిసరిగా తీసుకుంటున్న రుణాల మొత్తాన్ని తప్పనిసరిగా జీవనోపాదులపై వెచ్చించి ఆర్థిక పురోభివృద్ధి సాధించి సకాలంలో రుణాలు తిరిగి చెల్లించాలని ఏపిఎం శివ వివరించారు. ఈ కార్యక్రమంలో సి సి గంగోజి సంఘమిత్రలు సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమం...

విశాలాంధ్ర -సోమల : సోమల మండలంలోని ఎస్.నడింపల్లి మరియు పొదల కుంటపల్లి సచివాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలపై జగనన్న సురక్ష కార్యక్రమంను అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరి ంచిన 350 దరఖాస్తు లను పరిశీలించారు. పరిశీలించిన అనంతరం అర్జీదా రులకు ధ్రువపత్రాలను ఉచితంగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఎం.పి.పి.ఈశ్వరయ్య, వైస్ ఎం.పి.పి. ప్రభా కర్, సీనియర్ నాయకులు నాగేశ్వరరావు నాగభూషణంరెడ్డి, వ్యవసాయ సంచాలకులు శివకుమార్, ఏ.ఓ. సుధాకర్, ఆర్.ఐ.శుభుక్తుల్లా, కార్యదర్శి జయశంకర్ సర్పంచ్ లు వెంకట రమణ, జయరాంలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

108 వాహనాల్లో పైలట్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - చౌడేపల్లి : అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీస్ 108లో పైలెట్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలని 108 చిత్తూరు జిల్లా మేనేజర్ మోహన్ బాబు కోరారు చిత్తూరు జిల్లాలోని విజయపురం నింద్ర తవణంపల్లి కాణిపాకం పులిచెర్ల రూపుచర్ల కుప్పం గుడిపల్లి రామకుప్పం శాంతిపురం జీడి నెల్లూరు ప్రాంతాల్లో 108 వాహనాలందు పైలెట్లు కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు పదవ తరగతి ఉత్తీర్ణులై హెవీ డ్రైవింగ్ లైసెన్స్ లేదా బ్యాడ్జి నెంబర్ కలిగి 35 సంవత్సరాల లోపు ఉన్న అభ్యర్థులు ఇందుకు అర్హులన్నారు అర్హత కలిగిన అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలుతోపాటు బయోడేటాను జతపరిచి ఈనెల 21 తేదీలోపు మోహన్ బాబు 108 జిల్లా మేనేజర్ 108 104 జిల్లా కార్యాలయం చిత్తూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు దరఖాస్తులను అందించగలరన్నారు.

ఆస్తి తగాదాలతో వ్యక్తి హత్య

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని మనేంద్రం గ్రామ పంచాయతీకి చెందిన మొద్దులవంక గ్రామ సమీపంలో ఆస్తి తగాదాలతో ఓవ్యక్తి హత్యకు గురైన సంఘటన చోటు చేసుకుంది స్థానికుల మరియు మృతుని కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం ఆవుల కుప్పం గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తికి మనేంద్రం పంచా యతీ మొద్దులవంక గ్రామ సమీపంలో పొలం ఉన్నది అతని భూమి సమీపంలో నే మొద్దులవంక గ్రామానికి చెందిన జగన్నాధ్‌కు భూమి ఉంది కాగా కొంత కాలంగా మృతుని కుటుంబానికి మరియు జగన్నాథ్ కుటుం బానికి భూమి తగాదాల ఉన్నాయి ఈ నేపథ్యంలో గురువారం రవి కుటుంబీకులు తన పొలంలో పనులు చేసుకు ంటూ ఉండగా జగన్నాథ్ ట్రాక్టరుతో మృతునికి చెందిన పొలంలో ప్రవేశించరాదని దీనికి అభ్యంతరం వ్యక్తం చేస్తూ మృతుని కుటుంబీకులు మధ్య మాటా మాటా పెరిగి జగన్నాథ్ అనే వ్యక్తి రవి ని గడ్డ పార తో పొవడం జరిగిందని రవి కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడని జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని మృతుని కుటుంబీకులు తెలిపారు దీనిపై పోలీసులుకేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- గంగవరం: బెంగళూరు-తిరుపతి జాతీయ రహదారి పైన పొన్నమాకులపల్లి వద్ద రోడ్డు ప్రమాదం వల్ల తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం జరి గింది. స్థానిక ఎమ్మెల్యే వెంకీటే గౌడ ప్రమాదం గుర్తించి గాయపడిన వ్యక్తిని.అంబులెన్స్ ఎక్కించి ఆసుపత్రికి తరలించి వైదులను మెరుగైనా వైద్యం క్షతగాత్రుడికి అందించాలని ఆదేశించడం జరిగింది.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు మండలంలోని ఏపీ గ్రామ రెవెన్యూ శాఖా సహాయ సంఘం పిలుపు మేరకు జరుగు తున్న సమావేశానికి అధ్యక్షుడిగా కామ్రేడ్ దేవా వహించినారు. గురువారం పలమ నేరులో కూడా నిరసనతెలియజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్య దర్శి ఓబుల్ రాజు సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షుడు గిరిధర్ గుప్తా మాట్లా డుతూ... ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ శాఖల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 20,21 తేదీలలో అన్ని మండలాల్లో వీఆర్ఏల సమస్యల పరిష్కరిం చాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే విఆర్ఏలకు పే స్కేల్ వర్తింప చేస్తా మని వన్ టైం సెటిల్మెంట్ కింద 60 సంవత్సరాలు దాటిన ప్రతి వీఆర్ఏ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని వీఆర్ఏఎస్‌కు వీఆర్వో ప్రమోషన్ కల్పిస్తామని మాటిచ్చి నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయిన ఇంతవరకు వీఆర్ఏ ల సమస్యలు పరిష్కరించలేదు వీఆర్ఏ. ఎస్‌లకు టీ ఏ డి ఏ లు నిలుపుదల చేసి ఒక్కొక్క విఆర్ఎస్కు తో 19 వేల రూపాయలు రికవరీ చెయ్యమని డిమాండ్స్ కోరారు. ఎగ్జామ్ లేకుండా గ్రేడ్ వన్ వీఆర్వో ప్రమోషన్లను ఇస్తామని చెప్పి మాట తప్పడం సబబు కాదన్నారు. వీఆర్ఏఎస్ లు గ్రామాల్లోని అధికారులకు ప్రజ లకు ఎన్ని సేవలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుర్తించడం లేకపోవడం కాకుండారె వెన్యూ డిపార్ట్మెంట్లో చిరు ఉద్యోగులుగా పనిచేస్తున్నటువంటి మాలాంటి వారి మీద ప్రభుత్వం కక్ష కట్టడం సబబు కాదని తక్షణమే వీఆర్ఏ.ఎస్ లకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని కోరుతున్నారు. అప్పటికి పరిష్కారం చేయకపోతే ఆగస్టు 7,8 తేదీలలో జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు దీక్షలు కొనసాగిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, కిషోర్,మనోహర, సుబ్రహ్మణ్యం,కిరణ్, సుజాత, లావణ్య, అనిత,అరుణ, తదితరులు పాల్గొన్నారు.

150 రోజులు పూర్తి చేసుకున్న అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్న క్యాంటీన్ గురువారంతో 150వ రోజుకు చేరుకుంది. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు మాజీ మంత్రివర్యులు అమ రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో జనవరి నెలాఖరు నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం దిగ్విజ యంగా కొనసాగుతూ వస్తోంది. ఈ కార్యక్ర మానికి పలువురు దాతలు సైతం ముందుకొచ్చి తమ వంతు సాయాన్ని అందిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన అన్న క్యాంటీన్ ను వైకాపా ప్రభుత్వం మూసివేసినా పేద ప్రజల ఆకలి తీరు స్తున్న మాజీ మంత్రి అమర్ సేవలు అభినం దనీయమని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా అన్న క్యాంటిన్ నిర్వహనకు ముందుకొచ్చిన దాతలను టిడిపి నాయకులు సత్కరించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు వెంకటరమణ రెడ్డి, ఆర్ బీసీ కుట్టీ,నాగరాజు,మురళీ,అమరనాథ్ రెడ్డి,సురేష్, శ్రీనివాసులు, లోకేష్, బాబాజాన్, వాసు, ప్రమీల,పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు టిఫిన్ వితరణ

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సేవ కార్యకర్త మధుమో హన్ రావు ఆధ్వర్యంలో 30 మంది కార్మికులకు ఉదయం7 గంటల 30 నిమి షాలకు టిఫిన్ ప్యాకెట్లను వితరణగా అందించారు. ఈ సందర్భంగా సేవా కార్యకర్త మధుమోహన్ రావు మాట్లాడుతూ... కరోనా సమయంలో కూడా పారిశుద్ధ్య కార్మికులు ఎంతగానో ప్రజలకు సేవ చేశారని కొనియాడారు. అలాంటి పారిశుద్ధ్య కార్మికులకు తాను ఇస్తున్న టిఫన్ ను తీసు కోవాలని ఆయన కోరారు. పారశుద్ధ్య కార్మికులు అందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని సేవా కార్యకర్త మధుమోహన్ వారిని ఆశీర్వదించారు. అదేవిధంగా పట్టణంలో ఉన్న ధని కులు పారి శుద్ధ్య కార్మికులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కరోనా సమయంలో వారి ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేయడం జరిగిందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఎండియు వాహనాల ద్వారా పుస్తకాలు సరఫరా

విశాలాంధ్ర - పలమనేరు : పలమ నేరు ఎంఈఓ లీలారాణి సిబాల సుబ్రమణ్యం, సమక్షములో మండ లంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశా లలకు సెమిస్టర్ 2 పుస్తకాలు మండ లకేంద్రం నుండి పౌరసర ఫరాలు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎండియు వాహనాల ద్వారా సరఫరా చెయ్య బడింది. ముం దుగా మండల విద్యాశాఖ అధికారులు మరియు సి ఆర్.పిలు సమక్షంలో రూట్ మ్యాప్ వేసు కొనిన తరువాత మండల రెవిన్యూ శాఖ అధికారుల సహకారంతో సెమిస్టర్ 2 పుస్తకాలు విజయ వం తముగా పాఠశాలలకు చేర్చబడుతుందని తెలిపారు.

చిత్తూరు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర- చిత్తూరు : చిత్తూరు జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు,ఏలూరు యంపీ కోటగిరి శ్రీధర్ తెలిపారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షుడిగా హేమంత్ రెడ్డి,కార్య దర్శిగా బైరెడ్డిపల్లికి చెందిన కిషోర్ శ్రీనివాసన్ సహా ఏడు మందితో కూడిన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికనట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్ష,కార్యదరులు హేమంత్ రెడ్డి,కిషోర్ మాట్లాడుతూ గత పదేళ్లుగా ఎటువంటి అభివృద్ధి లేకుండా ఉన్న ఫుట్ బాల్ క్రీడని దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లడానికి ప్రయత్ని స్తామని , అలాగే జిల్లాలో మహిళా ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించి మహిళలని ప్రోత్సహిస్తామని, అలాగే గ్రామ స్థాయి నుండి ఫుట్ క్రీడని ప్రోత్సహిస్తామని, ప్రతీ నెలా ఒక్కో రాష్ట్రంతో ఆంధ్రప్రదేశ్ టీం ఆడుతుందని, ప్రపంచంలోనే నెంబర్ వన్ లాంటి అత్యంత క్రేజీ వున్న ఫుట్బాల్ క్రీడకు దేశంలో కూడా క్రికెట్ ని మించి క్రేజ్ వచ్చేట్లు కృషి చేస్తామని తెలిపారు. ఫుట్ బాల్ క్రీడాకారుల సమస్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్ళి,క్రీడాకారులకు తగిన ప్రోత్సాహకాలు అందించేలా కృషి చేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా చిత్తూరు నుండి ధరనీష్, సంయుక్త కార్యదర్శిగా పులిచెర్ల నుండి ముని కుమార్, ట్రెజరరీగా కుప్పం నుండి పవన్ కళ్యాణ్,సభ్యులుగా వినోద్,రవి ఎన్నికయ్యారు.

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పురి రమేష్

విశాలాంధ్ర - పుంగనూరు : రాష్ట్ర అధ్యక్షులు ఆదే శాల మేరకు ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల పెంపుదలపై చర్యలు,ఇతర విద్యారంగ సమ స్యలపై ఈనెల 25న తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మా ర్పురి రమేష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలలో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు మాత్రమే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకో వాలని,ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకో వాలని, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు తక్షణమే విడుదలచేయాలన్నారు. అదేవి ధంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని వునరుద్ధరించాలని,సంక్షేమ హాస్ట ళ్లను ఆధుని కరించి మెరుగైన వసతి సౌకర్యాలను కల్పించాలని కోరా రు.అమ్మ ఒడి పథకం విద్యార్థులందరికి వర్తింపజే యాలని, హాస్టల్ విద్యార్థుల కాస్మో టిక్ చార్జీలను పెంచా లని, డిగ్రీ,పోస్ట్ గ్రాడ్యు యేట్, పిహెచ్ డి విద్యార్థుల స్కాలర్ షిప్ మరియు మెస్ ఫీజులను పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే పెంచాలన్నారు. అద్దె భవ నాల్లో నడుపుతున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు సమకూర్చాలన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులను,కాలేజీలను నడుపుతూ విద్యార్థుల నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాల న్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టు లను తక్షణమే భర్తీ చేయాలి, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ పేద విద్యార్థులు చదు వుకునే ఎయిడెడ్ విద్యాసంస్థలకు ప్రభుత్వ సాయాన్ని కొనసాగించాల న్నారు. జీవో నెంబర్ 77ను రద్దు చేసి చదువుకునే ప్రతి విద్యార్థికి ఫీజు రియం బర్స్మెంట్ సౌకర్యాన్ని కల్పిం చాలని,మెగా డీఎస్సీని ప్రక టించాలని, జూనియర్ లెక్చరర్స్,డిగ్రీ లెక్చరర్స్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలను తక్షణమే చేపట్టాలని డిమాండ్ల మీద ఈనెల 25వ తేదీ అనగా (మంగళవారం) తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందుకు యాజమాన్యాలు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజల చెంతకే ప్రభుత్వం: మోహిత్‌రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రజలకు మెరుగైన పాలన అందించే దిశగా సీఎం జగనన్న ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం చంద్రగిరి మండ లంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. చంద్రగిరి మండ లంలో శానంబట్ల, ఎ.రంగంపేట, సచివాలయాల్లో సరిఫికెట్ల పం పిణీ చేపట్టారు. ప్రతి సచివాలయంలో మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం లభిం చింది. సీఎం జగన్ అర్హత కలిగిన 90 శాతం మంది ప్రజలకు ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నారని మోహిత్ రెడ్డి తెలిపారు. మిగిలిన 10 శాతం మందికి కూడా రేషన్ కార్డు, ఆధార్ కార్డుల్లో చిన్నపాటి మార్పులు, వివిధ సర్టిఫికెట్లు అవసరం రీత్యా నిలిచిపోయాయని పేర్కొన్నారు. వీరందరికీ కూడా ప్రభుత్వ పథకాలు మంజూరుకు జగనన్న సురక్ష దోహదం చేసిందన్నారు. ఏటా దాదాపు 26 పథకాల ద్వారా అర్హు లకు రూ.1 లక్ష నుంచి రూ.1.20 లక్షల వరకు ఆదాయం చేకూరుతోం దన్నారు. సీఎం జగనన్న పారదర్శక పాలనకు జగనన్న సురక్ష కార్యక్రమం అద్దం పడుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు, వైఎస్ ఆర్సీపీ నాయ కులు,ఎంపిడిఓలు,తహశీల్దార్‌లు, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో యువ క్రికెటర్ జితేష్‌శర్మ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురు వారం భారత యువ క్రికెటరు జితేష్ శర్మ దర్శించుకున్నారు. జితేష్ శర్మకు బీజేపీ యువమోర్చా శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు తానికొండ భరత్ నాయుడు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. జితేష్ శర్మ మొదట రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కటికం చందు రాయల్, బీజేపీ యువ మోర్చా సభ్యులు నంద, గిరి, సాయి, నాని, జీత్తు, కనపర్తి శ్రీధర్ రాయల్, గాలి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పొరుగు సేవల ఉద్యోగులను క్రమబద్ధీకరించండి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పురపాలక శాఖ శానిటేషన్ విభాగంలో పొరుగు సేవల కింద పని చేసే ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఆ సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు గురువారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం మేనేజరు ఉమా మహేశ్వరరావును కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్ర సందర్భంగా పురపాలక శాఖలో పొరు గుసేవల కింద పనిచేసే ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చా రన్నారు. అయితే జగన్ ముఖ్యమంత్రి అయి నాలుగేళ్లు దాటుతున్నప్పటికీ పొరుగు సేవల ఉద్యోగులను క్రమబద్ధీకరించక పోవడం బాధాకరమన్నారు. ముఖ్య మంత్రి ఇకనైనా స్పందించి తన పాదయాత్ర హామీని నెరవేర్చుకోవాలని వారు కోరారు. లేదంటే రాష్ట్ర వ్యాపిత ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో యూని యన్‌నేతలు జాన్,హరి, వెంకటేష్, మోహన్ కృష్ణ, మురళి తదిత రులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభను జయప్రదం చేయండి

-ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తిరుపతిలో సెప్టెంబరు 6వ తేదీన నిర్వహిం చనున్న సీపీఐ మహాస భను జయ ప్రదం చేయా లని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండలం ముళ్ళపూడి గిరిజన కాలనీలో సి.బత్తెమ్మ అధ్యక్షతన గురువారం శాఖా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవ య్య హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ, వచ్చాక రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకులు ధరలు విపరీ తంగా పెరిగి పోయాయన్నారు. అదేవిధంగా గ్యాస్, పెట్రోలు, విద్యుత్ ఛార్జీలు విపరీ తంగా పెంచడంతో పేద, మధ్యతరగతి ప్రజలు కొని తినే పరిస్థితుల్లో లేరన్నారు. ఇక నిరుపేదలకు సాగు పట్టాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అనంతరం మండల కార్యదర్శి మించల శివకుమార్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 6న తిరుపతిలో జరిగే బహిరంగ సభకు వ్యవసాయ, ఉపాధి కూలీలు, ప్రజాసంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా నేటికీ దళిత, గిరిజన కాలనీలు అభివృద్ధికి నోసుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల కార్యదర్శి రుద్ర ప్రాకు శ్రీనివాసులు, ఈశ్వరమ్మ, సుబ్బమ్మ, రామలక్ష్మమ్మ, సుబ్బయ్య, కుమారి, వెంకటమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

రణధీరపురం పంచాయతీ అభివృద్ధికి రూ.7.33కోట్లు

- చెవిరెడ్డి లక్ష్మీ గడప గడపకు ఆత్మీయ పలకరింపుకు విశేష స్పందన
- పూల వర్షం కురిపించిన స్థానిక ప్రజలు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం రణధీరపురం పంచా యతీ అభివృద్ధికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రూ.7.33కోట్లు ఖర్చు చేయడం జరిగిందని చెవిరెడ్డి లక్ష్మి వెల్లడించారు. గురువారం రణధీరపురం పరిధిలోని బీటీఆర్ కాలనీలో పర్యటించారు. గడప గడ పలో చెవిరెడ్డి లక్ష్మికి హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపలో ఆత్మీ యతను పంచుతూ తన బిడ్డ మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో పాటు ఆ పంచాయతీలో చేసిన అభివృద్ధి గురించి వివరించారు. అన్ని అర్హతలు కలిగియుండి సంక్షేమ పథకాలు అం దని వారికి తప్పకుండా పంపిణీ చేయా లని అక్కడి సచివాలయ సిబ్బందికి చెప్పారు. పంచాయతీ పరిధిలో ఇప్పటివరకు 80 రకాల అభివృద్ధి పనులు గుర్తించామని, 80శాతంకు పైగా పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా సిమెంట్ రోడ్ల నిర్మాణం పట్ల అక్కడి మహిళలు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి గడపలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకుంటూ ఆ కుటుంబానికి వెన్నంటి ఉంటామని మాట ఇచ్చారు.

సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - సత్యవేదు: తమ సమస్యలు పరిష్కరిం చాలంటూ వీఆర్ఏలు పలు వురు ఆందోళనకు దిగారు. గురువారం సత్యవేదు స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద సిఐటీయు ఆధ్వర్యంలో వీఆర్ఏలు నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ప్రతిపక్ష నాయకుడిగా పాద యాత్ర చేస్తూ విఆర్ఏ సమస్యలు పరిష్కరించి మన్ననలు పొందుతామన్నారు.అయితే అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు పూర్త వుతున్న వీఆర్ఏ సమస్యలు పరిష్క రిం చలేదని ఆయన ఆరోపిం చారు.దీనిపై పలు మార్లు వీఆర్ఏలు ఆందోళన చేపడు తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీ యమ న్నారు.రాజకీయ వేధింపులు లేకుండా చూడాలని ఆయన కోరారు.సుప్రీం కోర్ట్ ప్రకారం కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిఎ కటింగ్ జీవోను రద్దు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్ ఏలు చిరంజీవి, సుధాకర్,విజయం,రాజయ్య అనురాధ ,అలిమేలు,సురేష్, రత్నం ,యేసు,కామాక్షి,వెంకట్రామయ్య, మునిశేఖర్,ఫన్ కుమార్ పాల్గొన్నారు.

సబ్సిడీ ద్వారా నిత్యవసర వస్తువులను ప్రజలకు అందించాలి

పెరుగుతున్న ధరలను తగ్గించాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వం రైతుల పండించిన కూరగాయలు ప్రభుత్వ నేరుగా కొనుగోలు చేసి సబ్సిడీ ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు అందించాలని సిపిఐ జిల్లా కార్య దర్శి పి.మురళి డిమాండ్ చేశారు. గురువారం తిరుపతి ఆర్ సిరోడ్‌లో ఉన్న రైతు బజార్ ఎదుట సిపిఐ నగర్ సమితి ఆధ్వర్యంలో ధరలు తగ్గించాలని నిరసన ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకములకు అధిక ధరలు తగ్గించి అన్ని వస్తు వులను ప్రజలకు అందుబాటులో ఉంచుతానని రైతులు పం డించుతున్న పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తానని మాటలు చెప్పి అధికారం వచ్చిన తర్వాత ఏమాత్రం ధరలు తగ్గించక పోగా రోజురోజుకు ధరలు పెరుగుతున్న చూస్తూ ఊరుకుం టున్నాడని తీవ్రంగా విమర్శించారు. పండించిన రైతులకు వ్యాపారస్తులకు మధ్య దళారీ వ్యవస్థ పెరిగిపో వడంతో కొను గోలు వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటడంతో కొనుగోలు దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు నేడు టమోటా ధర 120 రూపాయలు, నూనె ధర 185 రూపా యలు , బియ్యం ధర 1300 నుంచి అమ్మకాలు జరుగుతు న్నాయని ఆదాయాలు లేని పేద వాళ్లు ఎలా కొనుగోలు చేసి తినగలుగుతారని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని అన్ని రకాల నిత్యవసర వస్తువులను ప్రభుత్వం సబ్సిడీ ద్వారానే ప్రజలకు అందించాలని అలాగే రైతు బజార్ల ద్వారా కూరగాయలు సబ్సిడీ కీ అందించాలని డిమాండ్ చేశారు . సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాద్ మాట్లాడు తూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రజలకు ధరల భారమే తప్ప న్యాయం చేసింది ఏమీ లేదన్నారు . ఓట్ల ముం దు ఒక మాట గద్దె కక్కిన తర్వాత మరో తీరుగా పాలకులు వ్యవహరిస్తున్నారని అందువల్లే మధ్య దళారీలను అరికట్టలేక ధరలు పెరగడానికి కారణం అవుతున్నారు ప్రభుత్వం నేరుగా రైతుల వద్ద నుంచి మన్నించిన పంటలను కొనుగోలు చేసి రైతు భరోసా కేంద్రాల ద్వారా తక్కువ ధరలకు ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు . ఈధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నంపెంచలయ్య , కె. రాధాకృష్ణ , బి.నదియా , వివిధ ప్రజాసం ఘాల నాయకులు ఎన్ డిరవి ,ఎన్ శివా , ఎం రామకృష్ణ , మహేంద్ర ,సి హెచ్ శివ కుమార్ , చిన్నం కాళయ్య, డి.రామచంద్రయ్య , ఎన్ మంజుల, సి.రత్నమ్మ , ప్రమీల , విజయ , నవీన్, ప్రసాద్, దప్పు సూరి , తదితరులు పాల్గొన్నారు .

సత్తెన్నలేని లోటు పంచాయతీకి తీరని లోటు

- తొండవాడ మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర - చంద్రగిరి: సత్తన్నలేని లోటు మా పంచాయ తీకి తీరని లోటు అని తొండవాడ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రగిరి మండలం తొండవాడకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తొండవాడ మాజీ సర్పంచ్ తపసి సత్యనారాయణ రెడ్డి-70 సం. గురువారం గుండెపోటతో మృతి చెందాడు. బుధవారం రాత్రి స్వల్పంగా గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన తిరుపతి సిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించారు. ఆసుపత్రులో చికిత్స పొందుతూ తపసి గురువారం ఉదయం మరణించారు. తెలుగుదేశం పార్టీకి ఎంతో నమ్మకంగా పనిచేసిన సత్యనారా యణ రెడ్డిని ఆపార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ రహదారి గుండా వెళ్ళిన ప్పుడెల్లా ఆప్యాయంగా పలకరించేవాడు. గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా, శుభ అశుభకార్యాలు జరిగినా వారి కుటుం బ సభ్యుని కన్నా మిన్నగా తపసి ముందుండి ఆ కార్యక్ర మాలు నిర్వహించడంతో పంచాయితీ ప్రజలే కాకుండా మం డల ప్రజల మన్ననలను పొందటం విశేషం. మంచి దైవభక్తి కలిగిన తపసి సత్యనారాయణ రెడ్డి ఇకలేరని తెలియటంతో ఆ గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. తొండవాడ పంచా యతీకి పెద్దదిక్కులా వ్యవహరించిన సత్యనారాయణ రెడ్డి లేని లోటు మా దురదృష్టకరమని గ్రామస్తులు ఆవేదన చెందుతు న్నారు. సత్యనారాయణ రెడ్డి కుమారుడు తపసి తిరుమల క్రైమ్9 న్యూస్ రిపోర్టర్ కావటంతో మండలంలోని సహచర పాత్రికేయులందరూ దగ్గరుండి తిరుమల రెడ్డిని, కుటుంబ సభ్యులను ఓదార్చి సహాయ సహకారాలు అందిస్తు న్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సత్తెన్న మృత దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పారు. శుక్రవారం ఉద యం 9 గంటలు కు సత్తెన్న స్వగ్రామం లో దహనక్రి యలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఒలంపియాడ్స్‌లో .... విజేత విద్యార్థుల సత్తా

మూడు లెవల్స్‌లో ప్రతిభ గోల్డ్, సిల్వర్ మెడల్స్ కైవసం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : నేషనల్ ఆస్ట్రానమీ అండ్ సైన్స్ ఒలింపియాడ్ నాసో సంస్థ వారు నిర్వహించిన పరీక్షలలో విజేత విద్యార్థులు సత్తా చాటారు. నేషనల్ ఆస్ట్రానమీ అండ్ సైన్స్ ఒలింపి యాడ్ నాసో సంస్థ వారు నిర్వహించిన పరీక్షలలో విజేత విద్యా ర్థులు మూడు లెవెల్స్ ని అధిగమించి తమ ప్రతిభను నిరూపిం చుకున్నారు. ఐదవ తరగ తికి చెందిన ఎం.కృత్తిక, వి. హెనిత్ నాసో ఒలిం పియాడ్ పరీక్షలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ విద్యార్థు లను పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ ఉమా సింగ్, ఉపాధ్యా యులు, పాఠశాల విద్యా ర్థులు వీరిని అభినందించారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గురువారం నిర్వహించిన ఉచిత హెూమియో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆలయ సిబ్బంది, భక్తుల కోసం తిరుపతికి చెందిన డాక్టర్ కేర్ హెూమియోపతి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురు వైద్యసేవలు పొందారు. వీరికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ కర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివా సులు, ఈఈ నూకరత్నం, ఏఈవో లోకేష్ రెడ్డి, పర్యవే క్షకులు శ్రీహరి, రాఘవేంద్ర, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, ఆలయ ఆర్ఎంపీ రామ్మూర్తి, డాక్టర్ కేర్ హెూమి యోపతి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా "జగనన్న సురక్ష" : చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రజలకు మెరుగైన పాలన అందించే దిశగా సీఎం జగనన్న ప్రజల వద్దకే ప్రభుత్వ సేవల ను అందుబాటులోకి తీసుకొచ్చారని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తిరుపతి రూరల్, చంద్రగిరి, పాకాల మండలంలో జగనన్న సురక్ష కార్య క్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ముందు తిరుపతి రూరల్ మండలంలో విద్యానగర్, ఓటేరు, చంద్రగిరి మండలంలో శానంబట్ల, ఎ.రంగంపేట, పాకాల మండలంలో మద్దినాయన పల్లి సచివాలయాల్లో సరిఫికెట్ల పంపిణీ చేప ట్టారు. ప్రతి పంచాయతీలో మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం లభించింది. పారదర్శకంగా సర్టిఫికెట్ల జారీ..సీఎం జగనన్న అర్హత కలిగిన 90 శాతం మంది ప్రజలకు ప్రభుత్వ పథకాలు అమలు జరుగుతోందని మోహిత్ రెడ్డి తెలిపారు. మిగిలిన 10 శాతం మందికి కూడా రేషన్ కార్డు, ఆధార్ కార్డుల్లో చిన్నపాటి మార్పులు, వివిధ సర్టిఫికెట్లు అవసరం రీత్యా నిలిచిపో యాయని పేర్కొన్నారు. వీరందరికీ కూడా ప్రభుత్వ పథకాలు మంజూరుకు జగనన్న సురక్ష దోహదం చేసిందన్నారు. ఏటా దాదాపు 26 పథకాల ద్వారా అర్హులకు రూ.1 లక్ష నుంచి రూ.1.20 లక్షల వరకు ఆదాయం చేకూరుతోందన్నారు. సీఎం జగనన్న పారదర్శక పాలనకు జగనన్న సురక్ష కార్యక్రమం అద్దం పడుతోందని అన్నారు. దేశంలో మరెక్కడా ఇటువంటి కార్యక్రమాలు అమలు కాలేదన్నారు. జగనన్న సారథ్యంలో ప్రజ లకు సేవ చేస్తుండటం గర్వంగా ఉందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా నియోజకవర్గ ప్రజలకు అందు బాటులో ఉంటూ నిరంతరంగా ప్రజా సేవకు పరితపిస్తున్నారని స్పష్టం చేశారు. నేను కూడా సీఎం జగనన్న ఆశయ సాధనకు, ఎమ్మె ల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా ప్రజల సేవకు అంకిత మవుతానని వెల్లడించారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదరించి ఆశీర్వదించాలని కోరారు.



విశాలాంధ్ర తిరుపతి జిల్లా

సురక్షతో సమస్యలు పరిష్కారం చేసుకోండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బుచ్చినాయుడు కండ్రిగ: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి సాధ్యమవుతుందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు.మండలంలోని వెస్ట్ వరత్తూరు సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, సర్పంచ్ దయాకర్,ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటిఆదిమూలం,మాట్లాడుతూ, సురక్ష కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించే ధ్యేయంగానే అధికారులు పనిచేస్తురన్నారు మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రత్యేక క్యాంపులలో అందే వినతులను అత్యంత వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ఏడు రోజుల ముందే దరఖాస్తులను స్వీకరిం చడంతోపాటు సమస్యలు పరిష్కారం మౌతు న్నాయన్నారు.ప్రజల వినతులను సంతృప్త స్థాయిలో పరిష్కరించడం, ఏ ఒక్కరూ మిగిలిపోకుండా అర్హులందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే లక్ష్యంతో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి అనుబంధంగా చేపట్టిన 'జగనన్న సురక్ష' ద్వారా సచి వాలయాలవారీగా ప్రత్యక సభలు నిర్వహిస్తున్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ప్రత్యేక క్యాంపులకు సంబంధించి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కు ఎలాంటి సర్వీసు చార్జీలను వసూలు చేయకుండ ప్రజలకి అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మునిశేమ్మ, తహసిల్దార్ భార్గవి,ఎంపీడీవో డి నరసింహారావు,జే సి ఎస్ కన్వీనర్ అందెనభాస్కర్ రెడ్డి,తులసి యాదవ్, నిరంజన్ రెడ్డి, కారణి రమణయ్య, జయ రెడ్డీ, బి ఎన్ కండ్రిగ పంచాయతీ సర్పంచ్ బూదూరువెంకటమ్మ, మధు, బాలశేఖర్, మునిరత్నం నాయుడు, తదితర కార్యకర్తలు, నాయకులు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

విద్యార్థులు, ఉద్యోగుల సమస్యలపై దృష్టిపెట్టండి

పద్మావతి వర్సిటీ వీసీకి వైయస్సార్ విద్యార్థి సంఘం వినతి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలోని విద్యార్థుల, ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలని ఆ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ భారతిని వైయస్సార్ విద్యార్థి విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి.ఓబుల్‌రెడ్డికోరారు. పద్మావతి యూనివర్సిటీ వీసీ ప్రొఫె సర్ భారతిని వైయస్సార్ విద్యార్థి విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి గురు వారం మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీసీ భారతిని శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అంద జేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, ఉద్యో గుల సంక్షేమానికి కృతనిశ్చయంతో పనిచేస్తోందని అన్నారు. ప్రభుత్వం నుంచి విద్యార్థులు, ఉద్యోగు లకు అందాల్సిన అన్ని సంక్షేమ ఫలాలను అందించేందుకు వీసీగా వారధిలా పని చేయాలని కోరారు. తద్వారా యూనివర్సిటీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

అంతర్జాతీయ చంద్రుని దినోత్సవం



విశాలాంధ్ర - సూళ్లూరుపేట : అంతర్జాతీయ మూన్ డే సందర్భ ముగా ప్రపంచ వ్యాప్తముగా అంతరిక్ష పరిశోధన కేంద్రాలలో మూన్ డే ను జరుపుకున్నారు,1969 జులై 20 న నీలాం స్ట్రాంగ్ మొదటి సారి చంద్రుని పై అడుగు పెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఈ రోజును అంతర్జాతీయ చంద్రుని దినోత్సవం గా జరు పుకోవడం జరుగుతుంది,నాల్గవ రౌండు లోకి చంద్ర యాన్ 3 ఇస్రో ఈ నెల 14 వ తేదీ ప్రయోగించిన చంద్రయాన్ - 3 ప్రస్తుత భూమి చుట్టూ తిరిగే ప్రక్రియలో భాగంగా మూడు రౌండ్లు పూర్తి చేసుకొని ఈ రోజు ఉదయం భారత కాలమానం ప్రకారం ఉదయం 6 గంటల 45 నిమిషాలకు నాల్గవ రౌండు ను ప్రారంభించింది , చంద్రయాన్ 3 ముందుగా భూమి చుట్టూ ఐదు రౌండ్లు తిరిగిన తరువాత తన ప్రయాణాన్ని చంద్రుని వైపుకు మళ్ళిస్తుంది, భూమి చుట్టూ తిరిగే చివరి రౌండును ఈ నెల 25 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల మధ్యలో మొదలు పెడుతుంది, ఆగస్టు 1 వ తేదికి చంద్రయాన్ -3 చంద్రుని కి దగ్గరగా చేరుకునే అవకాశం ఉంది అని ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు.

సంక్షేమం కొనసాగింపుకు మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలి

జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేదు: నిరుపేదల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్రంలో పెద్ద ఎత్తున అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలు కొనసాగింపుకు మళ్లీ అధికారం లోకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రావాల్సి ఉందని సత్యవేదు జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు.గురువారం మండల పరిధిలోని పెద్దఈటిపాకం,సత్యవేడు నాల్గవ సచివాలయం ప్రాంగ ణంలో గ్రామసర్పంచులు మంజుల రమేష్, రూబెన్, గోవిందస్వామి అధ్యక్షతన ఎంపీడీవో చంద్రశే ఖర్,తహసిల్దారు షేక్ జరీనా ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు.ముఖ్య అతిథు లుగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు నిరంజన్ రెడ్డి,సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్ తదితరులు హాజరయ్యా రు.ఈ సందర్భంగా పెద్ద ఈటిపాకం సురక్ష క్యాంపులో జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మాటా డుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తింపు చేయాలన్నదే ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు సెల్వి రమణ,షీలా రాబిన్, వ్యవసాయం మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,స్థానిక సచివాలయ కన్వీనర్లు సుగుణ, పలని, వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీధర్ రెడ్డి,పూలపలని,చెరివి విద్యుత్ శాఖ ఏఈ వెంకటసుబ్బయ్య,ఉపాధి ఏపీవో కృష్ణయ్య,ఎంఈఓ రవి, బాలురు గురుకుల ప్రధాన ఆచార్యులు సుబ్రహ్మణ్యం,వీఆర్వో ఇళయ రాజ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి,శిల్ప,సత్యవేడు పంచా యతీరాజ్ విస్తరణాధికారి మునిరవికు మార్,పంచాయతీ సెక్రటరీ జలజశ్రీ,రమ ణమూర్తి,లీలా మాధవ్, డిజిటల్ అసిస్టెంట్ ప్రకాష్ బాలాజీ, పలువురు గ్రామవాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రసాయనక ఎరువులు వాడకం తగ్గించాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : తొలకరి సాగులో భాగంగా రైతన్నలు పంటపొల్లాల్లో పనులు మొదలుపెట్టారు. అయితే ఈ సమయంలోనే రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలి. అటు విత్తనాల ఎంపిక నుంచి ఎరువుల వాడకం వరకు అన్ని విషయాల్లోనూ జాగ్రత్తగా ఎరువులు వాడకం వల్ల పంట దిగుబడి బాగుంటుందిని వ్యవసాయ జిల్లా వనరుల కేంద్రం అధికారి భాస్కరయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో గురువారం వ్యవసాయ శాఖ అధికారి భారతీ అధ్యక్షతన ఎరువుల వినియోగ సామర్థ్యం అనేది అనేక అంశాల మీద రైతులకు శిక్షణ తరగతులు నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వనరుల కేంద్రం అధికారి మాట్లాడుతూ ఎరువుల విని యోగ సామర్థ్యం అంటే ఒక కిలో రసాయనిక పోషకాన్ని పంటకు అందిచ్చినప్పుడు వచ్చే దిగుబడిని, ఎలాంటి రసాయన ఎరువు వాడకుండా వచ్చిన దిగుబడిని బేరీజు వేసుకొని తదనుగుణంగా రసాయన ఎరువు లను వాడటాన్ని సమర్థ ఎరువుల వినియోగం అవగాహన కలిగి ఉండాలన్నారు వరి పంటలో వృథా ఖర్చులు చేయకుండా వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు రైతులు పాటించి వ్యవసాయం కొనసాగిస్తే అధిక లాభాలు పొందవచ్చునన్నారు, ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖఎ డి, రమేష్ రెడ్డి, ఉద్యాన అధికారి యామిని, రైతు భరోసా కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పవిత్ర రెడ్డి చొరవతో
పంచాయతీ కార్మికులకు జీతాలు

విశాలాంధ్ర - రేణిగుంట : పవిత్ర రెడ్డి చొరవతో పంచాయతీ కార్మికుల కు 2 నెలల జీతాలు వచ్చాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ తెలిపారు. రేణిగుంట పంచాయతీ కార్మికులకు రెండు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని కార్మికుల నిరసన కార్యక్రమం గురు వారం రెండో రోజుకు చేరుకుంది. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డిలు హాజరైన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల కు రెండు నెలలుగా జీతాలు రాలేదు, అందుకే అనేక ఇబ్బందుల పాలవు తున్నారని, అధికారులు ప్రజాప్రతినిధులు హామీలు ఇవ్వడం తప్ప అమ లుకు నోచుకోలేదన్నారు. ఈ పరిస్థితుల్లో జీతాలు ఇచ్చేంతవరకు విధుల్లోకి వెళ్ళమని పంచాయతీ కార్మికులు పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కార్మికుల సమస్యలను అర్థం చేసుకున్న వైఎస్ ఆర్సిపి నాయకురాలు పవిత్ర రెడ్డి జోక్యం చేసుకొని కార్మికుల బాధలు అర్థం చేసుకొని రేణిగుంట ఎం.పి.డి. ఓ. హరిబాబు ఈ సమస్యను పరిష్కరించమని తెలిపారు. రేణిగుంట పంచాయతీ సర్పంచ్ నగేశం ఈవోపీఆర్ డి. వెంకటరత్నమ్మ లతో చర్చించి కార్మికుల రెండు నెలల జీతాలు వారి వారి అకౌంట్లో వేసే వరకు బాధ్యత తీసుకోవడం జరిగిం దన్నారు. కార్మికుల పోరాటంతో రెండు నెలల జీతాలు సాధించిన పంచా యతీ కార్మికులు సంతోషం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి వైఎస్ మణి, సిపిఐ మండల కార్యదర్శి బి.మోహన్ రెడ్డి, వి. కార్తీక్, అబ్దుల్ రజాక్, పంచాయతీ నాయకులు చంద్రకళ,రమణ, సుబ్బరాజు, వెంకటమ్మ, ప్రసాద్, గోవిందమ్మ, రాముల మ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.